తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
04 మార్చి 2026
పేజీలు : 9
Follow :

# జడ్చర్ల ఆసుపత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

**నలుగురు ఆసుపత్రి సిబ్బంది సస్పెన్షన్**

**ఘటనపై ఆరోగ్యశాఖ మంత్రికి ఫిర్యాదుచేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**చర్యలు చేపట్టిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**

**బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే**

మెయిన్ పేజీలో..





# దొంగలకు దేహశుద్ధి

**పట్టుకొని పోలీసులకు అప్పగింత**

**రెండు ద్విచక్ర వాహనాలు దహనం చేశారు**



మెయిన్ పేజీలో..

# మచ్చలేని నేత ఉప్పల గోపాల్ రెడ్డి

**గద్వాల నడిగడ్డ,మార్చి 3(జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాయల్ లాడ్జ్ దగ్గర ఉన్న గద్వాల మాజీ ఎమ్మెల్యే ఉప్పల గోపాల్ రెడ్డి విగ్రహానికి మంగళవారము ఆయన బంధుమిత్రులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గద్వాల మాజీ ఎమ్మెల్యే ఉప్పల గోపాల్ రెడ్డి 1967, 1985 సంవత్సరములలో రెండు పర్యాయములు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని, ఆయన హమాలీ నాయకులుగా మంచి పేరు ఉండేదని, ఆయన హయాంలోనే గద్వాలలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని, ఆయన నీతి నిజాయితీకి మారుపేరని,మచ్చలేని నాయకుడని ఈ సందర్భంగా ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా హమాలి వర్కర్స్‌కు వారి కుటుంబ సభ్యులు పండ్లు పలహారాలను పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి మనుమడు సిద్ధార్థ రెడ్డి,రఘునాథ్ రెడ్డి, రవి రెడ్డి,రిషి రెడ్డి, అభిమానులు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు కె .మోహన్ రావు, వైండింగ్ రాములు, కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్,నూర్ అహ్మద్, అచ్చన్న గౌడ్,జితేందర్ రెడ్డి, భీంషేన్ రావు, విజయ్ మేనేజర్,రమేష్ గౌడ్, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కలెక్టర్లు కృషి చేయాలి

**కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



వార్త మెయిన్ పేజీలో..



**మహమ్మదాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో హోలీ పండుగ వేడుకల సందర్భంగా గ్రామస్తులు, నాయకులు కలిసి కాముని కాల్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హన్మంత్ గౌడ్,వెంకటయ్య, లక్ష్మయ్య,హన్మంత్,గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

# చేర్యాలలో అక్రమంగా మద్యం సిండికేట్ దందా

- సీసాపై స్టిక్కర్ వేసి అదనంగా బాదుడు
- ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయం
- పట్టించుకోని అబ్కారీ శాఖ అధికారులు



మెయిన్ పేజీలో..

## డీసీఎం ఢీకొని ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం



**వెల్దండ మార్చి 03 (జనంసాక్షి) :** వెల్దండ మండలం హైదరాబాద్– శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై కల్వకుర్తి వైపు నుంచి వెల్దండ వస్తున్న.. వెల్దండ నుంచి కల్వకుర్తి వైపు వెళుతున్న డీసీఎం ఢీ కొట్టి ఆర్టీసీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గాను గట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఒంటెగుడిసె తండాకు చెందిన వడ్త్యావత్ గణేష్ (32) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతిచెందిన వ్యక్తి కల్వకుర్తి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్యా బుజ్జి తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

## ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం




**అచ్చంపేట మార్చి 3 (జనంసాక్షి):** నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లోని ఈరోజు ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల నుండి 40 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి అడవులు వణ్యప్రాణులపై అవగాహన కల్పించి వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు .తర్వాత ర్యాలీగా మసీద్ వరకు వెళ్లి.తర్వాత జంగల్ సఫారీ కి తీసుకెళ్లి అడవులు, జంతువులు, పక్షులు మొదలగు వాటి యొక్క ప్రాముఖ్యత వివరించడం జరిగింది. వారినీ ఫరాహాబాద్ వ్యూ పాయింట్ మరియు నిజాం షిఖర్ గర్ చూపించడం జరిగింది .తర్వాత వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరాబాద్ డివిజనల్ అధికారి శ్రీ రామ్మూర్తి , ఫ్లయింగ్ బనబీజీతీట ఈఆూ రామ్మోహన్ ,ఎఫ్ ఆర్వో వీరేష్ ,సెక్షన్ అధికారులు బీట్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## మండల కేంద్రంలో ఘనంగా హోలీ పండుగ



**వీపనగండ్ల, మార్చి 4 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలో హోలీ పండుగను గ్రామ ప్రజలు, చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరంలో హోలీ పండుగను ప్రజలు వివిధ రకాలైన రంగులు చల్లుకుని హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.యువతి, చిన్నారులు హుషారుగా ఒకరికి ఒకరు వివిధ రంగులను చల్లుకుంటూ సినిమా, జానపద పాటలకు నృత్యాలు చేశారు.



## ఉల్లాసంగా హోలీ

**అయిజ (జనంసాక్షి):** అయిజ మండలం బింగి దొడ్డి గ్రామంలో యువకులు , చిన్నారులు హోలీ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

## హోలీ వేడుకలలో ఎంఎల్‌సి దంపతులు



**రామచంద్రపురం,మార్చి 3(జనంసాక్షి):** రామచంద్రపురంలోని ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్వగ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ దంపతులు చిన్నారులు, మున్సిపాలిటీ కార్మికులతో కలిసి రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు.చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలను హోరెత్తించారు. ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి పిల్లలు రంగులు పోసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలో అంగరంగ వైభవంగా హోలీ పండుగ జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, చెడు పై సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగను చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి జరుపుకుంటారని తెలిపారు. ఈ రంగుల పండుగ అందరికీ సరికొత్త ఆనందాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. రంగులు చల్లుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పండుగను హుందాగా జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### 18వ వార్డు అభివృద్ధికి

## కోటి రూపాయల నిధులు మంజూరు

### వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్



**సదాశివపేట మార్చి 3 (జనంసాక్షి):** 18వ వార్డు అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరు అయినట్లు వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ తెలిపారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో శాస్త్రి రోడ్ నిర్మాణ పనులకు 73 లక్షలు,వార్డులో 2 బోర్ లతో పాటు 24 లక్షలతో అంతర్గత అండర్ గ్రౌండ్ డ్రైన్స్, సిసి రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ మాట్లాడుతూ జగ్గారెడ్డి ,నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామని అన్నారు. వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించినందుకు జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆటో కంపెనీలో అగ్ని ప్రమాదం

### ఎంఎల్ఆర్ ఆటో కంపెనలో అగ్ని ప్రమాదం



**తూప్రాన్ మార్చి 3 (జనంసాక్షి):** ఏంఎల్ఆర్ ఆటో పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో తీవ్రంగా మంటలు రేగి పొగ వ్యాపించింది దీనితో అక్కడ ఉన్న కొన్ని ఆటోలు కూడ దగ్ధమయ్యాయి. మనోహరాబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల ఆటో కంపెనీ చుట్టుపక్కల గుర్తుతెలియనీ వ్యక్తులు నిప్పు పెట్టగా ఎండ తీవ్రతకు అంటుకొని వేగంగా మంటలు సమీపంగా ఉన్న ఆటో కంపెనీకి చేరుకొని అక్కడ ఉన్న చెత్త ప్లాస్టిక్ అంటుకుని అక్కడే ఉన్న కొన్ని ఆటోలు కూడా కాలిపోయాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ ఘటన స్థలానికి చేరుకొని మంటలు నియంత్రణకు కృషి చేశారుఎలా జరిగింది ఎంత ఆస్తి నష్టం జరిగిందనేది తెల్వాల్సి ఉంది. మనోహరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కౌన్సిలర్ కు ఉషాకిరణ్ యూత్ సభ్యుల సన్మానం



**సదాశివాపేట, మార్చు 03 (జనంసాక్షి):** పట్టణంలోని 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు దంపతులను ఉషాకిరణ్ యూత్ సభ్యులు పట్టణంలోని పిఎంఆర్ హాల్లో శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా బామిని రవి కుమార్ మాట్లాడుతూ.. మా చిన్నానాటి మిత్రుడు పులిమామిడి రాజు రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎత్తుకు యెదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు, సభ్యులు, మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్‌లో హోలీ సంబరాలు



**సంగారెడ్డి, మార్చు 03 (జనంసాక్షి):** పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని 11వ వార్డు ఆదర్శనగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు కే.శంకర్ ఆధ్వర్యంలో మంగళ వారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కాలనిలో కామాదహనం చేశారు. మంగళవారం ఉదయం చిన్న పెద్ద తేడా లేకుండా కాలనీ ప్రజలు హోలీ సంబరాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ , వెంకటేశం, యాదగిరి , రాజు , తుకారం ,రాజ్ కుమార్ , విజయ్ కుమార్, రవి కిరణ్, ప్రశాంత్ , మారుతి , శ్రీనివాస్ , జంగం శివకుమార్ , జంగం మల్లేశం , సంజీవ్ , ఏవీ నరసింహులు , సతీష్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

### మండల వ్యాప్తంగా ఘనంగా హోలీ వేడుకలు



**చేర్యాల మార్చి 03 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా మంగళవారం అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు ఘనంగా అత్యంత వైభవంగా హోలీ వేడుకలు జరిగాయి. మత సామరస్యానికి చిహ్నంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. చిన్నలు, పెద్దలు అనే తేడా లేకుండా ఘనంగా హోలీ వేడుకలు జరిగాయి. కుల, మత, వర్గ బేధం లేకుండా అందరూ కలిసి రంగులు పూసుకొని ఎంతో సంతోషంగా, ఘనంగా, వైభవంగా కలిసికట్టుగా కులమత వర్గ ప్రాంతీయ భేదాలను మరిచి, అందరూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. వివిధ శాఖల అధికారులు సైతం చేర్యాల ప్రజలతో ఆనందోత్సాహాలతో గడిపారు.

## వాడవాడలో హోలీ సంబరాలు

**సంగారెడ్డి టౌన్ మార్చి 03 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలో హోలీ పండుగను పురస్కరించుకొని వాడవాడలలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు . చిన్నలు పెద్దలు తేడా లేకుండా రంగులు పూసుకుని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## వెల్దండలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

హోలీ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**వెల్దండ మార్చి 03 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో హోలీ పండుగ ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్,వార్డు సభ్యులు , గ్రామ మహిళలు, యువకులతో కలిసి హోలీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. హోలీ పండుగ హిందూ సంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పండగని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకత హోలీని జరుపుకుంటామని సర్పంచ్ అన్నారు. సమాజంలో స్నేహభావం, ఐక్యతను పెంపొందించే పండుగగా హోలీ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుడ్డేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, పురుషోత్తం చారి, గోసుల కొండయ్య, యువకులు బడక రామకృష్ణ, మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ బట్ట సంచులు పంపిణీ



**అలంపూర్ మార్చి 3 (జనంసాక్షి):** వడ్డేపల్లి మున్సిపాలిటీ లోని శాంతినగర్ లో పెద్ద మస్జీద్ లో శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి వారు మంగళవారం పలువురు ముస్లిం సోదరులకు బట్ట సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతు " అందరు బట్ట సంచుల నే వాడాలని, ప్లాస్టిక్ కవర్ ల వాడకం పూర్తి గా తగ్గించి, వాటి స్థానం లో బట్ట సంచులు వాడి, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చి దిద్దాలని వారు కోరారు. ప్లాస్టిక్ పై పోరాటం చేస్తున్న సేవా సమితి వారిని మైనారిటీ సోదరులు అభినధించారు. ఈ కార్యక్రమం లో రజాక్ మౌలానా, రెహమాన్, శేక్షవలి, రఫీ, ఇమామ్, రహీమ్, కమల్,సేవా సమితి సభ్యులు షేక్ అస్లాం షరీఫ్, మాలిక్, యువకులు పాల్గోన్నారు.

## దత్తగిరి మహారాజ్ పల్లకి సేవ, పాదయాత్ర భక్తులకు ఘన స్వాగతం

**న్యాల్ కల్, (జనంసాక్షి) :** ఝురాసంఘం మండలం, బర్దిపూర్ గ్రామం, శ్రీ దత్తగిరి మహారాజ్ 47వ వార్షిక అమర తిథి సందర్భంగా.. నిర్వహిస్తున్న 37వ పల్లకి సేవ, పాదయాత్రకు భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఐదు రోజులుగా కొనసాగుతున్న పాదయాత్ర సోమవారం రాత్రి న్యాల్ కల్ మండలంలోని హద్నూర్ గ్రామానికి చేరుకుంది. బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వర రామానందగిరి మహారాజ్, న్యామతాబాద్ ఆశ్రమ పీఠాధిపతి విశ్వానందగిరి మహారాజ్ లు భక్త బృందంతో కలిసి మంగళవారం ఉదయం హద్నూర్ గ్రామం నుండి పాదయాత్ర, పల్లకి సేవ కొనసాగింది. ఈ మేరకు న్యామతాబాద్ గ్రామానికి చెందిన సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మండల బీఆర్ఎస్ (న్యాల్ కల్) నాయకుడు భాస్కర్, తదితర భక్త బృందం ఘనంగా స్వాగతం పలికారు. కొంతమేరకు పీఠాధిపతులు, భక్తులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్‌కు జిల్లాకు 1772 డోసుల హెచ్‌పీవీ టీకాలు కేటాయింపు

### త్వరలో టీకా కార్యక్రమం ప్రారంభం
### డీఎంహెచ్‌వో డా. రవి కుమార్ నాయక్



**నాగర్ కర్నూల్, మార్చి 3 (జనంసాక్షి):** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌కు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలో మా వైరస్) టీకాలు చేరాయి. మొదటి విడతగా జిల్లాకు 1772 డోసుల హెచ్‌పీవీ టీకాలు కేటాయించబడినట్లు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా.రవి కుమార్ నాయక్ తెలిపారు. జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌లో టీకాలను స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, సిబ్బందికి అవసరమైన శిక్షణ పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో జిల్లా ఆసుపత్రి, సివిల్ ఆసుపత్రుల్లో టీకా కార్యక్రమాన్ని ప్రారంభిం చను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ దామగట్ల కుమార్ పాల్గొన్నారు.

## మార్చాల గ్రామపంచాయతీ వాటర్మెన్ ఆకస్మిక మృతి

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి



**కల్వకుర్తిరూరల్, మార్చ్ 3,(జనంసాక్షి):** కల్వకుర్తి మండలంలోని మార్చాలా గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మ్యాన్ మునగ చెట్టు బాలస్వామి సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగళవారం ఆయన మార్చాలా గ్రామానికి వెళ్లి బాలస్వామి నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన గోలి శ్రీనివాసరెడ్డి, ఈ కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాలస్వామి సేవలను స్మరించుకుంటూ, గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాచర్ల సర్పంచ్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడల సంతోష్ మల్లేష్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ఆనంద్, బాలరాజు, మల్లేష్,నరేష్,అలాగే ఃఖీూ పార్టీ నాయకులు డొక్కా లింగం, రమేష్,కిషోర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి దేవాలయం మూసివేత



**ఎర్రవల్లి, మార్చి 3 (జనంసాక్షి):** ఎర్రవల్లి మండలం బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం పూజలు నిర్వహించి మూసివేశారు. దేవాలయ అర్చకులు మారుతీ సందీప్ వాల్మీకి పూజారులు ఉదయం పూజలు నిర్వహించి ఈవో రామన్ గౌడ్ ఆధ్వర్యంలో గర్భగుడిప్రధాన ద్వారాలు మూసివే శారు. బుధవారం ఉదయం 4 గంటలకు సంప్రోక్షణ శుద్ధి అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.



## సదాశివపేటలో ఘనంగా హోలీ సంబరాలు

### జిటిఆర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా వేడుకలు

**సదాశివపేట (జనంసాక్షి):** సదాశివపేటలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకు న్నారు. చిన్న, పెద్ద కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని 22వ వార్డు జిటిఆర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ గారెల గౌరీదేవి తుల్జారం, జిటిఆర్ డెవలపర్స్ అధ్యక్షుడు తుల్జారాం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో, యువకులు, పెద్దలతో కలిసి హోలీని ఉత్సాహంగా ఆడుతూ, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, డీజే పాటలతో నృత్యాలు చేస్తూ పండుగను వైభవంగా జరుపుకున్నారు.

## భారతీనగర్‌లో కేరళ సంప్రదాయాల సందడి



**రామచంద్రాపురం, మార్చి 3 (జనంసాక్షి):** రామచంద్రపురం మండల పరిధిలోని భారతీ నగర్ డివిజన్‌లోని యెల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కేరళ సంఘం ఆధ్వర్యంలో అట్టుకల్ అమ్మ వారి ఆశీస్సులతో పొంగల్ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ సంస్కృతులు , సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కేరళ సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. కార్యక్రమంలో అనీష్, బిన్ను, సుదర్శన్, అనిల్, బిజు తదితరులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ గౌడ్, చిన్న, రాకేష్, మునీందర్ పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పొంగల్ నైవేద్యాన్ని సమర్పించారు. సాంస్కృతిక ప్రదర్శనలు, భజనలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వాహకులు ఆదర్శ్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## నంగునూరు మండలం వ్యాప్తంగా ఘనంగా హోలీ సంబరాలు

**నంగునూరు మార్చి 3 (జనంసాక్షి):** నంగునూరు మండల వ్యాప్తంగా హోలీ పండుగ పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో చిన్నారులు పెద్దలు ,మహిళలు అంతేనా లేకున్నా పెద్ద ఎత్తున హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఎంతో ప్రేమ అనురాగాలతో , చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు, చల్లుకుంటూ , మహిళా మణులు, చిన్నారులు, సందడి చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని , రోజువారు సమస్యలు పనులు మర్చిపోయి హోలీ సంబరాల్లో పాల్గొనడం మధురానుభూతిని కలిగిస్తుందని అన్నారు.



## సంత సాధనలో.. మనమంతా ఒకటే

### పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాలకవర్గానికి సన్మానం



**పెబ్బేరు మార్చి 3 (జనంసాక్షి):** పెబ్బేరు సంత సాధనలో మనమంతా ఒకటే అని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు .మంగళవారం పెబ్బేరు పురపాలక కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు మున్సిపాలిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కౌన్సిలర్ లకు ఘన సన్మానం పెబ్బేరు సనీత పరిరక్షణ సమితి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇటీవల పెబ్బేరు మున్సిపాలిటీలో జరిగిన ఎలక్షన్లలో విజయం సాధించి పదవులు పొందిన పుర పాలకవర్గం కౌన్సిలర్లు కరుణ శ్రీ సాయి నాథ్, హరి శంకర్ నాయుడు జమ్ములమ్మ ,భాగ్యలక్ష్మి శివ, తాటికొండ కృష్ణ, శివసాయి, శివ ప్రసాద్ రెడ్డి, మన్యం, పర్వీన్ షకీల్, సౌజన్య దిలీప్ రెడ్డి పూలమాల శాలువాలతో అభినందించి సన్మానించారు. పెబ్బేరు పట్టణంలో నెలకొన్న అన్ని సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తూ అదేవిధంగా పెబ్బేరుకు ప్రధాన ఆదాయమైనటువంటి రాష్ట్రంలోనే అతిపెద్ద సంత అయినటువంటి పెబ్బేరు సంత స్థల వివాదాన్ని త్వరలో పరిష్కరించి సంతకు శాశ్వత పరిష్కారనీ అందజేసి పెబ్బేరు ప్రజలకు బహుమతిగా ఇవ్వాలని ఈ ఐదేళ్లలో మంచి పాలన కొనసాగిస్తూ పట్టణ ప్రజల మన్నన పొందాలని ఆకాంక్షించారు... ఈ సన్మాన కార్యక్రమంలో సంత కాంట్రాక్టర్లు సంత సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి



**నారాయణపేట మార్చి3 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కి సూచించారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి పర్యాటక ప్రాంతంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులతో సంఘటన సృజన్ అభియాన్ శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ బలోపేతం ఇతర అంశాలపై దిశా నిర్దేశం చేసినట్లు డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ముద్ర ప్రతినిధికి ఫోన్ ద్వారా తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించి పార్టీని మరింత పటిష్టం చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలాగే డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ కొంతసేపు మాటా మంతి నిర్వహించారు.

## నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**మల్దకల్ మార్చి 3 (జనంసాక్షి)** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఈనెల 4 తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు.మొత్తం 242 వార్డు సభ్యులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ జరుగుతుంది.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు మొదటి బ్యాచ్ గ్రామపంచాయతీలు తొమ్మిది వార్డు సభ్యులు 95 స్థలం రైతు వేదిక వద్ద జరుగును. రెండో బ్యాచ్ గ్రామపంచాయతీలు తొమ్మిది వార్డు సభ్యులు 82.స్థలం రైతు వేదిక వద్ద జరుగును. మూడో బ్యాచ్ గ్రామపంచాయతీలు 7 వార్డు సభ్యులు 63మంది మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద శిక్షణా తరగతులు జరుగుతాయి. వార్డు సభ్యులు తప్పకుండా హాజరై తమ విధులు, బాధ్యతలు గురించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## 8వ వార్డులో ముళ్ళపొదల తొలగింపు



**అలంపూర్ మార్చి 3 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు గాజులపేట కాలనీలో మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ఆదేశాల **మేరకు, వైస్ చైర్మన్ మాల నర్సింహులు సూచనల మేరకు:** ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది ఉన్నందు వలన రోడ్డు ఇరువైపుల ముళ్ళపొదలను జెసిబితో తొలగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట్ రాములు, హోలియా దాసరి వెంకటేష్, సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ మాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకురాలిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మహమ్మదాబాద్,మార్చి 3 (జనంసాక్షి) :** సీనియర్ నాయకురాలని పరామర్శించిన,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీటీసీ,నీరటి బాలమ్మ,అనారోగ్యంతో ఉన్నవిషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ పి.వెంకటరామిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సందోల చిన్నహన్మయ్య,కోట్ల రాములు,మంగళవారం నాడు తమ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు.ఈసందర్భంగా,మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ చెప్పిన సమయం పాటించి.సరైన సమయానికి మందు మాత్రలు వేసుకోవాలని సూచించారు.గతంలో తెలుగుదేశం పార్టీ హయంలో గాధిర్యాల్ గ్రామా ఎంపీటీసీగా,ఆమె పదవి చేశారు. గ్రామానికి ఎంతో సేవలు అందించారని అన్నారు.బాలమ్మ అనారోగ్యం నుండి కోలుకొని ఆరోగ్యంగా ఉండి బిఆర్ఎస్ పార్టీకి గ్రామానికి మరింత తమ సేవలు అందించాలని,పార్టీ నాయకులు కోరారు. కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికుడు జి అనంతయ్య, వార్డుమెం బర్ అర్జున్ హన్మయ్య,సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన



**మునిపల్లి, (జనంసాక్షి):** సహజ వ్యవసాయంపై మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనిత రెడ్డి మాట్లాడుతూ...రసాయన ఎరువులు, మందులు తగ్గించి జీవామృతం, ఘన జీవామృతం, నీమాస్త్రం వంటి ద్రావణాల వినియోగించడంతో నేల ఆరోగ్యం మెరుగుపడి, ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయని రైతులకు సూచించారు అలాగే మిద్దె తోటల పెంపకం, ఇంటి అవసరాల కోసం కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల సాగు ,కుటుంబానికి పోషకాహార భద్రతపై అవగాహన కల్పించడం జరిగిం దని ఆమె తెలిపారు. ముఖ్యంగా తక్కువ స్థలంలో ఎక్కువ లాభం వస్తుందని, అందుకు మహిళా సంఘాలు, రైతు సమూహాలు దీనిని స్వయం ఉపాధి మార్గంగా అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్నేహ, గ్రామ సర్పంచ్ వీరేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఉప సర్పంచ్ నిజం సర్కార్

## తండ్రి మరణం చాలా బాధాకరం

### ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తిరూరల్,మార్చ్ 3,(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా,కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామ ఉపసర్పంచ్ నిజంసర్కార్ తండ్రి నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత విషాదకరం.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ అకాల మరణంపై తీవ్రగ్ర్భ్భాంతి వ్యక్తం చేశారు.గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,ఈ అకాల మరణం చాలా బాధాకరం. కుటుంబానికి మా పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్చర్ల సర్పంచ్ కృష్ణ రెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కడల సంతోష్ మల్లేష్,నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్,వార్డు సభ్యులుకిషోర్ బాలరాజు, మల్లేష్,డొక్కా లింగం,నరేష్ రమేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కాశి ఆలయం ద్వారా బంధనం

### చంద్రగ్రహణం.. అంబా రామలింగేశ్వర ఆలయం మూసివేత



**వెల్దండ మార్చి 03 (జనంసాక్షి) :** దక్షిణ కాశీగా పిలువబడుతున్న శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవస్థానం మండల పరిధిలోని గుండాల గ్రామంలో గల శివాలయాన్ని కేతుగస్తా చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 గంటలకు స్వామివారి అభిషేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ద్వార బంధం చేశారు. తిరిగి 04 మార్చి 2026 బుధవారం రోజున ఉదయం 6:00 గంటలకు సంప్రోక్షణ అనంతరం భక్తులకు ఆర్జిత సేవలు దర్శనములు యధావిధిగా ఉంటాయని కావున భక్తులు గమనించగలరని ఆలయ పూజారులు , సంతోష్ శర్మ, సురేష్ శర్మ,నరహరి శర్మ, శివశర్మ, మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వెల్దండలో ఘనంగా హోలీ సంబరాలు

**వెల్దండ మార్చి 03 (జనంసాక్షి) :** వెల్దండ మండలం వ్యాప్తంగా హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని , కొందరు సహజసిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారుచేసిన రంగులను చల్లుకున్నారు. ఈ వేడుకల్లో జంగిలి యాదగిరి, గోరేటి భరత్, మహేందర్, చిన్న ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో పడి వ్యక్తి మృతి

## రాజగోపాల్పేట గ్రామంలో పండుగ వేళ విషాదం



**నంగునూరు, మార్చి 3, (జనంసాక్షి):** హోలీ వేళ రాజగోపాలపేటలో విషాదం నెలకొంది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజ గోపాల్ పేటలోని పెద్ద చెరువులో ఆకుబత్తిని శ్రీనివాస్ శవాన్ని మంగళవారం గుర్తించారు. రాజగోపాల పేటకు చెందిన ఆకుబత్తిని లక్ష్మ య్య రెండవ కుమారుడైన ఆకుబత్తిని శ్రీనివాస్ (48)గా గుర్తించారు. ఆకుబత్తిని శ్రీనివాస్ 15 సంవత్సరాలుగా సిద్దిపేటలో నివాసం ఉంటు న్నాడు. బీడీ కంపెనీలో పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు. సంతానం లేరు. భార్య కవితతో సిద్ధిపేటలో ఉండి బీడీ కంపెనీలో పని చేస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఆకుబత్తిని శ్రీనివాస్ పట్ల గ్రామ స్తులుగ్ర్భాంతికి గురయ్యారు. శ్రీనివాస్ చెరువులో పడి మృతి చెందిన విషయాన్ని గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని చెరువులో బయటకు తీసి శవ పంచ నామా నిర్వహించారు. ముఖంపై, చేతులపై గాయాలున్నాయి. మృతదేహా న్ని చెరువులోని చేపలు కొరకడంతో ఈ గాయాలు ఏర్పడ్డాయని అనుమా నిస్తున్నారు. దీన్ని బట్టి శ్రీనివాస్ రెండు రోజుల కిందటనే చెరువులో పడి చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నారు. శవ పరీక్ష నిమిత్తం సిద్దిపేట ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాద కుటుంబానికి

# ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆర్థిక సహాయం

## బాధిత కుటుంబానికి అండగా గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ (జనంసాక్షి) :** వెల్దండ మండలం శ్రీశైలం – హైదరాబాద్ జాతీ య రహదారిపై ఎన్నమ్స్ హాస్పిటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ఒంటి గుడిసె తండాకు చెందిన వద్త్యావత్ గణేష్ సోమవారం మృతి చెందారు. ఈ విషాద ఘటనపై సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు, అలాగే టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు నాగులు నాయక్ రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తంగా వారి కుటుంబానికి రూ. 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని పిల్లల చదువు ల విషయంలో ఎలాంటి అవసరం వచ్చిన తాము సహాయం చేస్తామని గోలి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, సర్పంచ్ మౌనిక లచ్చిరామ్ నాయక్, నారాయణ పూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్,వార్డు సభ్యులు ఆనంద్ ,పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ ఆలయం మూసివేత



**పాపన్నపేట, మార్చి 3 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా లోని వనదుర్గమ్మ ఆలయాన్ని చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం తాత్కాలికంగా మూసివేశారు.బుధవారం ఉదయం దేవాలయ శుద్ధి,మహా సంప్రోక్షణ, హారతి,విశేష పూజల అనంతరం భక్తులకు పునఃదర్శనం ఉంటుందని ఆలయ ఈఓ వీరేశం,అర్చకులు పార్థివ శర్మ తెలిపారు.

# కురుమన్న కుటుంబాన్ని ఆదుకుంటాం

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు మార్చి 3 (జనంసాక్షి):** ఉద్యోగం రాక కుటుంబాన్ని పోషించుకోలేక మృత్యువాత పడ్డ కురుమన్న కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో ఎస్సీ కుటుంబానికి చెందిన కురుమన్న గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గ్రామాన్ని సందర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. శ్రీశైలం ముంపు ప్రాజెక్టు నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. యజమాని లేని కుటుంబం ఊహించుకోలేమని, విచారం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, నాయకులు ఎం కరెస్వామి, పెద్దింటి వెంకటేష్ ఎద్దుల సాయినాథ్ జగన్నాథం నాయుడు, ఎం.రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బలపడుతున్న గొల్లపల్లి చీర్కపల్లి

# రిజర్వాయర్ వ్యతిరేక పోరాటం




**రేవల్లి, మార్చి 03 (జనంసాక్షి):** ఏదుల మండలంలోని గొల్లపల్లి చీర్కపల్లి జంట గ్రామాల రిజర్వాయర్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 65 రోజులపాటు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఇరిగేషన్ అధికారులు రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకోకపోతే రాబోయే కాలంలో అనేక నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. దీక్షకు మద్దతుగా జంట గ్రామాల ప్రజలు దీక్షా శిబిరానికి ఎంతోమంది దాతలు సహకరిస్తున్నారు.

## పెద్ద శంకరంపేటలో

# ఘనంగా హోలీ సంబరాలు

**పెద్ద శంకరంపేట (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండలంలో మంగళవారం హోళి సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. హోలీరం గకేళి.. అంటూ యువకులు ,పెద్దలు ,మహిళలు, వయస్సుతో తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ హోలీని ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సవాల మధ్య డప్పు చప్పుళ్లు, యువకుల కేరింతలు, డ్యాన్సులు చేసుకుంటూ యువత హోలీ సంబరాలను అంబరానికి అంటేలా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ప్రేమ ,ఆప్యాయతలను పంచుకుంటూ ఆలింగనం చేసుకుంటూ ,ఆనందాన్ని వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో హోలీ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు.హోళి వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,యువకులు, పెద్దఎత్తున హ్యాలీ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నారు.



# ఘనంగా హోలీ వేడుకలు



**మల్దకల్ మార్చి 3 (జనంసాక్షి):** మల్దకల్ మండలంలోని హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.హోలీ పండుగ ఆనందం ప్రేమ స్నేహానికి సూచిక. పాత కోపాలు మునస్పార్థాలు మర్చిపోయి అందరితో కలిసి ఉండాలని సూచించే సామెత... మంగళవారం హోలీ పండుగను యువత ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో హోలీ సంబరాలు జరుపుకున్నారు. అమరవాయి, బిజ్వారం, ఎలుకూరు మల్దకల్ పాల్వాయి, తదితర గ్రామాలలో రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు యువత రంగురంగులతో ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సహజమైన రంగులను వాడకుండా దుకాణాలలో ఉండే రంగులను వాడి పలు అనారోగ్యాలు పాలై ఇబ్బందులకు పాలవుతున్నారు.

# ఘనంగా కామ దహనం

- గోశాలలో రాజస్థానీ గేర్ మండల్ ఆధ్వర్యంలో హోలీ కార్యక్రమాలు
- హాజరైన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎడ్ల రమేష్, అమీన్పూర్ సిఐ



**అమీన్పూర్, మార్చి 3 (జనంసాక్షి):** హోలీ పర్వదినం సందర్భంగా కామ దహనం కార్యక్రమం రాజస్థాన్ గేర్ మండలి గోశాల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా రాజస్థాన్ గేర్ మండలి ఆధ్వర్యంలో గోశాల ప్రాంగణంలో హోలీ సంబరాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం చంద్రగ్రహణం ఉన్నందున ఒకరోజు ముందస్తున సోమవారం రాత్రి కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోశాల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎడ్ల రమేష్, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గేర్ మండలి ఆధ్వర్యంలో వారిని రాజస్థానీ పగిడి తో ఘనంగా సన్మానించారు. రాజస్థానీ గేర్ మండలి సభ్యుల కోలాటం హోలీ కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# హోలీ వేడుకలలో చిన్నారుల కేరింతలు



**తూప్రాన్, మార్చి 3 (జనంసాక్షి) :** తూప్రాన్ పట్టణంలో హోలీ వేడుకలు అత్యంత ఘనంగా ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ వేడుకలు జరుపుకున్నారు. ఉదయం నుంచే పట్టణంలో రంగుల హరివిల్లు వాతావరణంతో కళకళలాడింది. పలు వీధులు, కాలనీలు రంగులతో నిండిపోగా చిన్నారులు, యువత రంగుల చల్లాటాలతో ఉత్సాహంగా హోలీ ఆటలు ఆడుతూ సందడి చేశారు.యువకులు నృత్యాలు చేస్తూ వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. కుటుంబ సభ్యులు, మహిళలు కూడా రంగులు చల్లుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. విద్యానగర్ కాలనీ లో చిన్నా?పెద్దా అనే తేడా లేకుండా కాలనీ వాసులు అందరూ కలిసి హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవడంతో తూప్రాన్ పట్టణం పండుగ వాతావరణంలో మునిగిపోయారు.

### మల్లికార్జున స్వామికి

## కన్నుల పండువగా రథోత్సవం



**కొల్చారం, మార్చి 3 (జనంసాక్షి):** మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం పైతర గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం ఊరేగింపు రమణీయంగా సాగింది. రథోత్సవం అలంకరణ గ్రామానికి చెందిన ఎల్లుగారి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బంతిపూలతో విశేషంగా అలంకరణ చేశారు. అనంతరం పల్లకిపై ఊరేగింపుగా ఆలయ ఆవరణలోని స్వామి వార్లను రథంపై కొలువుదీర్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణత్రిపాఠీ ఆచార్య, రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాదవానంధ సరస్వతి స్వామి పర్యవేక్షణలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథం వద్ద టెంకాయలు, గుమ్మడి కాయలు కొట్టిన తరువాత సాంప్రదాయ బద్దంగా రథోత్సవానికి నైవేద్యం సమర్పించి, రథాన్ని ముందుకు లాగారు. రథంపై మల్లికార్జున స్వామి వార్లను విహరించగా భక్తులు దర్శించుకొని పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేస్తూ గ్రామస్తులు నీళ్ల సాకలు పెడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ల నడుమ, శివసత్తుల పూనకాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాబన్నగా రవితేజ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మురళి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ భానుప్రకాష్ రెడ్డి, కోశాధికారి కుమ్మరి శివకుమార్, సభ్యులు మాడబోయిన మల్లేశం, శేఖర్, లక్ష్మీనారాయణ, భూమయ్య, అంతయ్య, రాజు, నర్సింలు, కార్తీక్ రాజు, సాయిలు, సంతు, మల్లేశం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ని

## పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తిరూరల్, (జనంసాక్షి):** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ మంగళవారం ఉదయం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెల్లంపల్లి గ్రామానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ను పరామర్శించారు. అనంతరం మంగమ్మ భౌతికకాయం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, కల్వకుర్తిమాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమారు,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మునిగి ఓ యువకుడు మృతి



**చిన్న శంకరం పేట (జనంసాక్షి):** చెరువులో మునిగి ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో మంగళవారం హోలీ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ఇదే గ్రామానికి చెందిన కర్రే మహేందర్ (20) పాల్గొని తన స్నేహితులతో కలిసి హోలీ ఆడుకోవడానికి బయటకు వెళ్లినాడని, కానీ మధ్యాహ్నము సుమారు 1గంటలప్పుడు హోలీ ఆడుకొని వచ్చి చందంపేట పెద్ద చెర్వులో స్నానము చేయుటకు వెళ్లి, ప్రమాదవశాత్తు అట్టి పెద్దచెర్వు నీటిలో మునిగి చనిపోయినా డని మృతుని తండ్రి కర్రే చిన్న నర్సింలు ఫిర్యాధు చేయగా కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం మూసివేత



**మల్దకల్ మార్చి3 (జనంసాక్షి):** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా పూజలు నిర్వహించి ఉదయం 7.30 గంటలకు మూసి వేశారు. మళ్లీ బుధవారం ఉదయం నాలుగు గంటలకు దేవాలయాల సంప్రోక్షణ అనంతరం భోజన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తారని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రవి, మధుసూదన్ రెడ్డి,వాల్మీకి పూజారులు,భక్తులు పాల్గొన్నారు. చంద్రగ్రహణం సాయంత్రం 6:47 గంటలకు ముగిసింది. గ్రహణం తర్వాత స్నానం చేయాలని పండితులు తెలిపారు. గ్రహణం కంటే ముందు వండిన వంటలు పచ్చళ్లపై దర్భ పుల్లలు ఉంచాలని చెప్పుతున్నారు. ఇండ్లు పూజగదిని గంగాజలంతో స్తుతి చేసుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల గ్రహణ సమయంలో కేతువు ద్వారా ఏర్పడే ప్రతికూల ప్రభావాలు తొలగిపోతాయని నమ్మకం.

## ప్రేమ విఫలమై నర్సు ఆత్మహత్య



**నారాయణఖేడ్ (జనంసాక్షి) :** తనకు ప్రేమించిన ప్రేమికుడు తన ఫోను లేపడం లేదని, నాకు ప్రేమించి మోసం చేశాడని హైదరాబాద్ మియాపూర్ లో ప్రవేట్ హాస్టల్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉంది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మం డలం పిప్రి తాండ కు మెగావత్ సోను బాయి (20) సంవత్సరాలు సిర్గాపూర్ మండలం గైరన్ తండా (ఎస్) కు చెందిన బానోవత్ (ఆడే) చందర్ కుమారుడు నారాయణ వీరు హైదరాబాదులోని మియాపూర్‌లో రెండు సంవత్సరాల నుంచి ఓ ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తున్నారు. అప్పటి నుంచి వీరు ప్రేమించుకుంటున్నారని ఇద్దరి మధ్య గొడవ జరగడంతో మనస్థాపానికి గురై మంగళవారం ఆత్మహత్య చేసుకున్నదని వారు తెలిపారు. పిప్రి తండాకు చెందిన మెగావత్ హరి సింగ్ ఈయనకు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అందులో ఐదో కుమార్తె మృతి చెందడంతో పిప్రి తండాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. తండ్రి హరి సింగ్ మియాపూర్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## బీరంగూడలో ఇఫ్తార్ విందు

### ఎమ్మెల్యేతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



**అమీన్పూర్, మార్చి 3,(జనంసాక్షి):** బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యునూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అమీ న్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, నగేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

### కంబాలాపూర్ గ్రామం

## చుట్టూ ఉన్న ముళ్ల చెట్లను తొలగింపు



**కంబాలాపూర్ (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కం బాలాపూర్ గ్రామంలో గ్రామం చుట్టూ ఉన్నటు వంటి ముండ్లకంచతోపాటు శివాలయం దగ్గర రోడ్డుకు ఉన్నటువంటి మట్టిదిబ్బలను , వేసవికాలం దృష్ట్యా ఎస్సీ కాలనీలో ఉన్న నిరుపయోగంగా బోరును ఆ పరిసరాలు కంప చెట్లతో నిండి ఉన్న బోరు జెసిపి చే కంప తొలగించి బోరును మరమ్మతుల కోసం క్లీన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, మరియు వార్డు మెంబర్ మనోజ్ , వాటర్ మ్యాన్ వెంకటయ్య యాదవ్ ,తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## భక్తి శ్రద్ధలతో జిల్లా వ్యాప్తంగా కామదహనం



**నారాయణపేట మార్చి 3 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం కానదహన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి కామాదహనం వేడుకలు జిల్లా కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తమలో ఉన్న అతీత కోరికలను దహనం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆటా పాటలతో కాముని వేడుకలు చిన్నా పెద్ద మహిళలు అందరు ఉత్సవాల్లో పాల్గొన్నారు. పట్టణంలో ఈ ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు

### సర్పంచ్ వెంకట్ రెడ్డి



**నారాయణపేట మార్చి 3(జనంసాక్షి):** వేసవికాలంలోనీటి ఎద్దడి లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగనీరు సరఫరా చేస్తానని అప్పిరెడ్డి పల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట మండల అప్పిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన పేద వారందరికీ మంజూరు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిల్ కుమార్.శ్రీనివాస్. యువకులు మాణిక్యప్ప.హన్మంత్.విక్రమ్. బొక్క నరసింహ. అశోక్. పారిశుధ్య కార్మికులు.భగవంత్ . కృష్ణయ్య.పోతుల నరసింహ.పాల్గొన్నారు.

# సప్త వర్ణాల .. సందడి



**పాపన్నపేట, మార్చి 3 (జనంసాక్షి) :** రంగుల పండుగ హోలీ కన్నుల పండువగా సాగింది. మంగళవారం మండల కేంద్రం పాపన్నపేటలో మర్రి చెట్టు వద్ద,పాతూరు,కుమ్మరి గైనీ,నీలగైనీ,మెదక్ –బొడ్మట్ పల్లి పాపన్నపేట ప్రధాన రహదారి సమీపన యువకులు,నాయకులు,చిన్నారులు,మహిళలు సప్త వర్ణాల రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

## నేటి నుండి ఫాజీల్ నగర్ గుట్ట పై

# 39వ ఆరాధన ఉర్సు ఉత్సవాలు

**శివ్వంపేట మార్చి 3 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం నవాబు పేట గ్రామ శివారులోని ఫాజిల్ నగర్ గుట్టపై ఈనెల 4 నుంచి 6 వరకు 39వ ఆరాధన ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఫాజీల్ నగర్ గుట్ట ఆశ్రమ నిర్వాహకులు మహమ్మద్ లతీఫ్ షరీఫ్ చిస్తీ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాజిల్ నగర్ గుట్టపై మూడు రోజులు జరగబోయే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అందులో భాగంగానే ఈనెల 4న ఉదయం 10 గంటలకు యోగేశ్వరుల సమాధి పవిత్ర స్నాన ము, మధ్యాహ్నము జెండా, గంధం ఊరేగింపు, రాత్రి 11 గంటల వరకు ఖవ్వాలి ఉంటుంది. అలాగే ఈనెల 5న రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు దీపాలంకరణోత్సవము, ఆ తర్వాత రాత్రి 8 గంటల నుంచి 11 గంటల వరకు ఖవ్వాలి భజన, అదేవిధంగా ఈనెల 6న ఉదయం 9 గంటలకు ఖత్మే ఖురాన్, తదుపరి ఖవ్వాలి, ఆ తర్వాత భక్తులకు తీర్థప్రసా ధన వితరణ ఉంటుందని ఆశ్రమ నిర్వాహకులు లతీఫ్ షరీఫ్ చిస్తీ తెలి పారు. 39వ ఆరాధన ఉర్సు ఉత్సవాలకు సద్గురు అల్ హజ్ హజరత్ ఖ్వాజ మహమ్మద్ హకీం షరీఫ్ చిస్తీ సిద్దిపేట పీఠాధిపతి వస్తున్నారని ఆయన తెలియజేశారు.

## పతంజలి యోగ కేంద్రంలో

# ఘనంగా హోలీ సంబరాలు



**నర్సాపూర్ (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని పతంజలి యోగ కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు నిత్య జీవన యోగ సాధన సమితి పతంజలి యోగ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రకృతి సిద్ధమైన రంగులతో ఆనందంగా సంతోషంగా ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ సంజీవ్ రమేష్ బాదే పాపారావు దయా నంద చారి శ్రీనివాస్ రాజేష్ వినోద్ కుమార్ చెన్నయ్య రవి నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు



**సిద్దిపేట (జనంసాక్షి):** సిద్దిపేట పట్టణం లోని సంతోష్ నగర్, వెంకటాద్రి నగర్, సందీప్ నగర్ కాలనీలో హోలీపండుగ పురస్కరించుకొని చిన్నారులు పెద్దలు ,మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఎంతో ప్రేమ అనురా గాలతో , చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు, మహిళా మణులు, చిన్నా రులు, సందడి చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని , రోజువారు సమస్యలు పనులు మర్చి పోయి హోలీ సంబరాల్లో పాల్గొనడం మధురాను భూతిని కలిగిస్తుందని అన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**జడ్చర్ల, మార్చి 3 (జనంసాక్షి):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 2008లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన తొలి త్యాగధనుడు మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అని బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 18 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం జడ్చర్ల సిగ్నల్ గడ్డ చౌరస్తాలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటాలకు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. 2009లో పార్టీ నిర్ణయానికి కట్టుబడి మిత్రపక్షం గెలుపు కోసం, అలాగే ఎంపీగా కేసీఆర్ విజయం కోసం లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కోడుగల్ యాదయ్య, పిట్టల మురళి, రఘుపతి రెడ్డి, ఇంతియాజ్ ఖాన్, ప్రణిల్ చందర్, దేవా రాంమోహన్, బి.కె.ఆర్, పరమటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్

# కార్యాలయంలో హోలీ వేడుకలు



**మెదక్, మార్చ్ 3 (జనంసాక్షి):** మెదక్ జిల్లా క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, సిబ్బంది పరస్పరం రంగులు చల్లుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం సాదాసీదాగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, ఎసైలు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా హోలీ సంబరాలు



**మెదక్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో హోలీ కార్యక్రమాల్లో రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ , అధికారులు సిబ్బందితో కలిసి స్వయంగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ?కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు చేపట్టి కౌన్సిలర్ పావని



**మక్తల్, మార్చి 03 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులోని ఆజాద్ నగర్ చౌరస్తా సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో ఇబ్బందులు పడుతుండటాన్ని గుర్తించి మంగళవారం మున్సిపాలిటీ సిబ్బందితో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించినట్లు స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఇప్పటికే స్థానిక వార్డు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా మని, సిసి రోడ్లు డ్రైనేజీలు, మిషన్ భగీరథ పైప్లైన్ పనులు చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి 16వ వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు శాయ శక్తులా కృషి చేస్తానని అల్కూరి పావని తెలిపారు. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కూరి రవికుమార్, మున్సిపల్ సిబ్బంది , స్థానిక నాయకులు కొలిమి హనుమంతు, రంజాన్ రాజా, ఆనంపల్లి రమేష్, కడే చూర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిపల్లిలో కనుల పండువగా

# వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ



**ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి సర్పంచ్ బొజ్జ గీత**

**ఉప్పునుంతల (జనంసాక్షి):** మండల పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయ కల్యాణ మండపం వద్ద సోమవారం రాత్రి వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా, కనుల పండుగగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల మధ్య, శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారికి పట్టువస్త్రాలు, విశేష పుష్పాలంకరణలతో వివాహ మహోత్సవం జరిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులకు కన్నుల పండుగగా, ఆధ్యాత్మిక అనుభూతినిచ్చింది. కళ్యాణోత్సవం స్వామివారి మహిమను, వారి కళ్యాణగుణాలను భక్తులకు కళ్లకు కట్టినట్లుగా వేద పండితుడు వివరించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు భజనలు,మంగళ వాద్యల మధ్య . మంగళవారం ఉదయం ఉత్సవ విగ్రహాలను ఊరేగించి తేరు గుంచారు. ఈ కార్యక్రమంలో ప్రవాసీ ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి సర్పంచ్ బొజ్జ గీత, ఉప సర్పంచు రేసోజు శ్రీనివాసాచారి, వార్డు సభ్యులు పర్వతాలు, చాకలి మల్లయ్య, వెంకటయ్య, దెంధీ భారతమ్మ దామోదర్‌రెడ్డి, ఆంజనేయులు, తోళ్ల రాజు , చంద్రకాంత్ రెడ్డి గాదెల వెంకటేష్, తోటపల్లి వెంకట్ రెడ్డి , రమేష్ గౌడ్ , శేఖర్ గౌడ్ సర్వేయర్ సురేష్ , భాస్కర్‌రెడ్డి, రాజు, పాల్గొన్నారు.

# 2లక్షల ఎల్ ఓసీ అందజేసిన

**మార్కెట్ ఛైర్మన్ శివారెడ్డి**

**నారాయణపేట మార్చి 3 (జనంసాక్షి):** నారాయణపేట మండలం శేర్నపల్లి గ్రామానికి చెందిన ధారమోని అనిత కు మంగళవారం 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంపురం సదా శివారెడ్డి అందజేశారు. ప్రజల సమస్య ల పరిష్కారం కోసం తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ప్రభుత్వం తరపు న అందించే సహాయ పథకాల ద్వారా బాధిత కుటుంబానికి అవసరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేర్నపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రంగుల కేళి.. ఆనందాల హోలీ



**సంప్రదాయ రంగులు వాడితేనే మేలు**

**చైనా రంగులు యమ డేంజర్**

**పిల్లలకు ఇష్టమైన రంగుల పండుగ 'హోలీ'**

**జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు**

**హోలీ సంబరాలకు సిద్ధమవుతున్న యువత**

**గ్రహణం కారణంగా బుధవారం హోలీ వేడుకలు**

సంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి)

ఫాల్గుణ మాసం.. పౌర్ణమి సమయం.. చల్లగాలులు వేడెక్కే వేళ.. లేలేత చిగుళ్లతో విరబూసిన పూరెమ్మలతో చెట్లన్నీ వసంత రాగాలతో పులకిస్తుండగా హోలీ వస్తుంది. రంగు నీళ్లలో తడిసి ముద్దవుతూ, కేరింత లతో తుళ్లిపడుతూ... చెమ్మకేళీలు ఆడుకునే ఈ అందాల హోలీ పుట్టుపూర్వో త్తరాల గురించి విభిన్న కథలు ప్రచారంలో ఉన్నాయి. ఫాల్గుణ పౌర్ణమి నాడు వచ్చే ఉత్సవం కనుక ఫాల్గుణోత్సవమని, వసంత రుతువుకు స్వాగతం పలికే ఉత్సవం కనుక వసంతోత్సవమని పిలుస్తారు. పౌరాణిక నేపథ్యాలు చాలానే ఉన్నా.. మన ఆచార వ్యవహారాల వెనుక ఉన్న ఆరోగ్య సూత్రం చాలా గొప్పది. హోలీ వేళ.. 'జనంసాక్షి' కథనం...

రంగులపండగకు పురస్కరించుకొని జిల్లా వాసులందరూ బుధవారం హోలీ సంబరాలకు సిద్ధమయ్యారు. పేరుకు హిందువుల పండుగే అయినా..అందరు ఏకమై చేసుకునే సంబరాల్లో ఈ పండుగా ఒక్కటి సరదాగా ఒకరిపై ఒకరు రంగు నీళు జల్లుకోవడం, బంధుమిత్రుల ముఖారవిందా లకు రంగులు పూసే సరదా ఇది. ఆబాల గోపాలం ఏకమై ఆడుకునే ఆట. వర్షం కురిసినప్పుడు ఆకాశంలో కనిపించే ఇంద్ర ధనుస్సు... ఈ పండుగరోజు నేలపై కనిపించడం విశేషం.

**కొట్టు కొట్టు కొట్టు... రంగుతీసి కొట్టు**

'కొట్టు కొట్టు కొట్టు... రంగుతీసి కొట్టు.. రంగులోనే లైపు ఉందిరా..' అన్నారు ఓ సినీ గేయ రచయిత. నిజమే. రంగుల్లో జీవితం ఉంటుంది. జీవితం రంగుల మయం కాకుంటే నిస్తేజం ఆవరిస్తుంది. అందుకే.. హోలీ పండుగ సందర్భంగా బుధవారం రంగుల్లో మునిగితే లేందుకు అందరూ సిద్ధమయ్యారు. రంగులను ఒకరోజు ముందే సిద్ధం చేసుకున్నారు. మార్కెట్లో లభించే వివిధ రకాల రంగులను కొనితెచ్చుకున్నారు. ఆనందోత్సా హాల నడుమ జరిగే ఈ పండుగ వసంత రుతువు, పా ల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఈ పండుగనే కాముని పున్నమి, డోలికోత్సవం అని కూడా వ్యవ హరిస్తారు. జిల్లాలోని చాలా గ్రామాలలో హోలీ పండగ రోజు కొంత మంది విచిత్ర వేశాధారణతో వ్యాపార సముదాయల ముందు ప్రదర్శన చేస్తారు.

**ఆచారం.. ఆరోగ్య భాగ్యం**

వసంత కాలంలో వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తాయి. హానికారక సూక్ష్మ జీవులు జ్వరాలు, జలుబు తదితర రోగాలను కలిగిస్తాయి. వ్యాధుల నుంచి రక్షించుకునేందుకు సహజమైన రంగులు పూసుకోవడం మొదలైంది. ఔషధ గుణాలున్న నిమ్మ, పసుపు, కుంకుమ, బిల్వ పూలు, పత్రాలు ఉపయోగించి ఈ రంగులను తయారు చేసేవారు. కానీ ఆధునిక పోకడలతో అరోగ్యం కలిగించే ఔషధాలు పోయి హానికారక రసా యనాలు మార్కెట్ లోకి వచ్చాయి. ఈ రసాయనాలు కలిపి తయారైన రంగులను వాడితే చర్మ వ్యాధు లతోపాటు అనేక వ్యాధులు సంభవిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**కాముని పున్నమి**

సతీ వియోగంతో తపస్సులో ఉన్న శివునికి, హిమవంతుని కుమార్తె అయిన పార్వతిని ఇచ్చి వివాహం చేయాలని దేవతలు తలుస్తారు. శివుని తపోభంగం కలిగించే బాధ్యత మన్మథునికి అప్పగిస్తారు. మన్మథుడు పూల బాణాలు సంధించి శివుని మనస్సు పార్వతిపై మళ్లిస్తాడు. దీంతో పార్వతీ పరమేశ్వరుల వివాహం జరుగుతుంది. మన్మథ బాణ ప్రభావం తొలగిపోగానే శివుడు మన్మథునివల్ల తపోభంగము అయిందని గ్రహిస్తాడు. తన మూడో కన్నుతో మన్మథుని భస్మం చేస్తాడు. పతీ వియోగంతో మన్మ థుని భార్య రతీదేవి శివుడ్ని వేడుకోగా శివుడు అనుగ్ర హించి, శరీరం లేకుండా బతికే వరం ఇస్తాడు. వర మిచ్చిన రోజు.. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి. కాముడు తిరిగి బతికిన రోజును కాముని పున్నమి గా చెబుతుంటారు.

**సహజ సిద్ధమైన రంగులే మేలు**

వసంత కాలంలో వాతావరణ మార్పుల పల్ల వైరల్ జ్వరాలు, జలుబు వస్తాయని ప్రజలం విశ్వసిస్తారు. అందుకు సహజమైన రంగుల పొడులను చల్లుకోవడం వల్ల ఔషధంగా పని చేస్తాయి. ఆయుర్వేద వైద్యులు నిమ్మ, కుంకుమ, పసుపు ఉపయోగించి ఔషధ రంగుల మిశ్రమాలను తయారు చేస్తారు. రంగులు తడిగా కావాలనుకుంటే మోదుగ పుష్పాలను రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేవరకు ఉంచుతారు. ఔషధ లక్షణాలున్న ఈ మిశ్రమాన్ని నీటిలో కలిపి ఒకరిపై ఒకరు చలుకుంటే ఆది ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుంది తప్ప హాని చేయదు.

**రసాయన రంగులతో ప్రమాదం**

రసాయనాలు కలిసిన రంగులతో ప్రమాదం ఈ రంగులు పూసుకోవడంతో చర్మవ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ శరీరంపై చల్లుకునే క్రమంలో ముక్కు నుంచి ఉపరితిత్తుల్లోకి రంగుల అవశేషాలు ప్రవేశించడం ద్వారా సంబంధిత వ్యాధులు వస్తాయి. కంటికి సష్టం జరుగుతుంది. సహజ సిద్ధంగా తయారైన రంగులతో హోలీసు జరుపుకోవాలి. అప్పుడే అందరికీ



ఆనందం

**రసాయన రంగులతో అనారోగ్యం**

కాలక్రమేణా కొందరు వ్యాపారులు లాభార్జనే ధ్యేయంగా రసాయన రంగులను ప్రోత్సహిస్తున్నారు. వసంతకాలంలో రంగులను ఇచ్చిన వృక్షాలు చనిపోతే వాటికి ప్రత్యామ్నాయంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు రసాయనాలను ఉపయోగించి తయారు చేసే రంగు లను ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం హోలీ పండగకు వాడే రసాయనాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వివిధ రకాల పొడిరంగులను కలిపి రసాయనాలుగా తయారుచేసి చల్లుకోవడం వల్ల అస్తమా, చర్మానికి సంబందించిన వ్యాధులకు గురవుతారు. కాబట్టి సురక్షితమైన, సహ జమైన రంగులను తయారు చేసుకోవాలి. కాస్త ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ దీని వల్ల ఆరోగ్యానికి హని వుండదు.

**ఈ జాగ్రత్తలు తప్పని సరి**

రంగులు జల్లుకోవడం, వాటర్ గన్లతో రంగు నీళ్లను కొట్టడం ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ఒక్కోసారి ఈ సరదా విషాదాన్ని నింపొచ్చు. హోలీ ఎంత సందడిగా జరుపుకున్నా కొన్ని జాగ్రత్తలు తీసు కోవడం తప్పనిసరి. ఫలితంగా హోలీ ప్రమాదకరంగా మారిపోయింది. కృత్రిమ రుగుల వల్ల చర్మ క్యాన్సర్లు, ఎలర్జీలు, కళ్ల దెబ్బతినడం వంటి నష్టాలెన్నో ఉన్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో సహజసిద్ధమైన రంగులతో హోలీని జరుపుకోవాలన్న నినాదం విస్తృ తంగా సాగుతోంది. ప్రకృతిలో లభించే పూలు, ఆకులతో తయార య్యే సహజ సిద్ధమైన రంగులతో హోలీ జరుపుకో వాలి. రంగులు జల్లుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి, రసాయనాలతో తయారైన రంగులను ఉపయోగించ కూడదు, ఈ రంగుల వల్ల కళ్లకు హాని కలగొచ్చు. ఒకవేళ కళ్లలో రంగుపడితే వెంటనే నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. కంటి నుంచి నీరు కారడం, కన్ను ఎరుపె క్కడం జరిగితే తక్షణమే కంటి వైద్యులను సంప్రదించాలి. నలుపు రంగు దుస్తులను దరించడం మంచిది. పొడవు చేతుల చొక్కాలు, చేతులకు గౌజులు, కాళ్లకు సాక్స్ లు తప్పనిసరిగా వేసుకోవాలి. తలపై రంగులు పడకుండా టోపీ పెట్టుకోవాలి. హోలీ ఆడిన తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఈ సమయంలో రంగు నీళ్లు నోట్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రంగుల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తే సొంత వైద్యం చేసుకోకూడదదు. సమీపంలోని వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవడం మంచిది.

**పిల్లలకు అవగాహన కల్పించాలి : మునిపల్లి సర్పంచ్ సౌందర్య నరేందర్ గౌడ్**



ప్రస్తుతం మార్కెట్లు రసాయనాలు కలిపిన రంగులు ముంచెత్తు తున్నాయి. ఈ రంగుల వినియోగం వల్ల పిల్లలకు ఎక్కువ నష్టం కలుగుతుంది. వీరి చర్మం, ఊపిరితిత్తుల భాగాలు చాలా సున్నితంగా ఉంటాయి. తొందరగా ప్రభావితం అవుతాయి. పదేళ్లలోపు పిల్లలను వీలైనంత వరకు ఈ పండుగకు దూరంగా ఉంచడం చాలామంచిది. వీలుకానప్పుడు సంప్రదాయ రంగులు వారిని మోటివేట్ చేయడం అవసరం.

**సాధారణ రంగులు వాడాలి : చిన్న చెల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ**



ఉత్తరాది రాష్ట్రాల నుంచి అరువు తెచ్చుకున్న రంగుల పండుగ ఇది. ఒకప్పుడు సంప్రదాయ రంగులనే ఎక్కువ మంది వినియోగించేవారు. సంప్రదాయ రంగుల స్థానంలో ఇప్పుడు రసాయనాలు కలిసిన రంగులు ప్రవేశించాయి. ఈ రంగంల్లో మానవ ఆరోగ్యానికి చాలా హానికరమైనవి కూడా ఉన్నాయి. ముఖ్యంగా చర్మ సంబందిత వ్యాదులు, ఇతరత్రా సమస్యలు సృష్టిస్తాయి. పసుపు, కుంకును, బీట్రూట్, క్యారెట్, పచ్చటి కాయగూరలతో తయారు చేసిన రంగులను పడగ రోజు వాడుకుంటే సంతోషంతోపాటు ఆరోగ్యానికి దోకా ఉండను. తల్లిదండ్రులు కూడా పండుగలో పాలుపంచుకునే తమ పిల్లలకు ఈ విషయాన్ని తెలియజెప్పి చైతన్యపరచాలి.

**రంగులు చిమ్మటమంటే భలే సరదా : విద్యార్థి అలంకృత**



హోలీ పండుగ వస్తేచాలు ఎక్కడలేని సంతోషం. రంగులు చిమ్మటమంటే భలే సరదా. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు అందరం చిందులు వేస్తాం. మా ఇంటి పండుగగా చేసు కుంటాం. పిల్లలం ఎక్కువగానే భాగస్వాములవుతారు. ఎవరూ అడ్డంకి చెప్పరు. అందరూ కలసి కేరింతలు కొడుతూ పండుగ చేసుకుంటాం. ఇంతటి సరదా పండుగ మరోటి మాకు లేదు.

**కళ్లు జాగ్రత్త : డాక్టర్ కృష్ణ మూర్తి**



హోలీ రంగుల ఆట ఆడేట ప్పుడు జాగ్రత్తగా ఉండాలి. లేక పోతే అంధత్వం వచ్చే ప్ర మాదం ఉంది. అన్ని రంగు లను కలపడం వల్ల కంటికి ఇరిటేషన్ రెడ్నెస్ వచ్చి భవిష్య త్తులో చూపు మందగించే ముప్పు ఉంటుంది. కంటిపై రంగు పడినప్పుడు వెంటనే కడిగి, దగ్గర ఉండే ఆసుపత్రికి వెళి చూపించాలి. చైనా రంగులు వాడటం ప్రమాదకరం. సాధ్యమైనంత వరకు సహజసిద్ధమైన రంగులు వాడటం మంచిది. చైనా రంగుల్లో రసాయనాలు ఎక్కు వగా ఉండటం వల్ల అవి కళ్లు, తలపై పడితే చర్మ సమ స్యలు తలెత్తే ప్రమాదం ఉంది. కొన్ని అలర్జీలు రావొచ్చు.

### ఆక్రమించలేదు.. తహసీల్దార్ అవకాశం ఇస్తే

# జీవనోపాధికి తాత్కాలిక డబ్బాలు నిర్మించుకున్నాం

**ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకోవాలి**

**ప్రభుత్వ భూమి స్వాధీనంలో ఎలాంటి స్వార్థం ఉండొద్దు : జక్కుల ఆశన్న**

**వీపనగండ్ల, మార్చి 4 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని 721 భూ సర్వే సంఖ్యలో గల 16 ఎకరాల 20 గుంటల భూమి ఆక్రమణకు గురవుతున్న విషయం తెలిసిన విషయమే. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల కాలంలో జరిగిన చర్చల సందర్భంగా 721 సర్వేనెంబర్లో గల అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం మండల తహసీల్దార్ కార్యాలయం నుండి ఆక్రమంగా శాశ్వత నిర్మాణాలు చేపట్టిన అక్రమదారులకు, జీవనోపాధి కోసం తాత్కాలికంగా నిర్మించిన ప్రజలకు ఇటీవల నోటీసులు ఇవ్వడం జరిగింది. జీవనోపాధి కోసమే నిర్మించుకున్న హోటల్ యజమాని జక్కుల ఆసన్న మాట్లాడుతూ మేము అక్రమంగా నిర్మించుకొని తాత్కాలిక నిర్మాణాలు చేపట్టలేదని గతంలో మండల కేంద్రంలో పనిచేసిన తహసిల్దార్ ప్రభాకర్ రావు ఆదేశానుసారం జీవనోపాధికి తాత్కాలిక నిర్మాణాలు చేసుకున్నామని అన్నారు. కొందరు రాజకీయ పలుకుబడి, ధన బలంతో ప్రభుత్వ భూమిలో శాశ్వత నిర్మాణాలు చేసినవారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. జీవనోపాధి కోసం నిర్మించుకున్న



స్థలాలు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అక్రమంగా శాశ్వత నిర్మాణాలు చేపట్టిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి నోటీసులు సమానంగా ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు చట్ట ప్రకారం ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. విలేకరుల మిత్రులు ( కొందరు) జీవనోపాధి కోసం నిర్మించుకున్న వారికే నోటీసులే కాకుండా అక్రమంగా శాశ్వత నిర్మాణాలు చేపట్టిన వారి నోటీసుల గురించి అధికారులను అడగాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు జీవనోపాధి కోసం ప్రభుత్వ భూమిలో మరో స్థలం కేటాయించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

## జిల్లా టెన్నికైట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బైకాటీ బాల్ రెడ్డి



**మక్తల్, మార్చి 03 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా టెన్ని కైట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పిఈటి బైకాటీ బాల్ రెడ్డి ని నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం తెలిపారు. నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు పి ఈ టి బైకాటి బాల్రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి వారికి క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు పంపుతానని తెలిపారు. నారాయణపేట జిల్లా టెన్ని కైట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన బాల్రెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప, కోశాధికారి డి .రాము అభినందించారు.

## పురుగు మందు తాగి ..



**పాపన్నపేట, మార్చి 3 (జనంసాక్షి) :** చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన విషాద సంఘటన నార్సింగి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు..గ్రామానికి చెందిన జిన్న దుర్గభవాని (24) అనారోగ్య విషయమై ఇంట్లో బాధపడుతూ ఉండేది. గత నెల 27న రాత్రి వేళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగింది. కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రి కి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్స కోసం గాంధీ ఆసుపత్రి కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## పశు వైద్యశాల భవనాలకు నిధులు మంజూరు

**ఊర్కొండ, మార్చి 03 (జనంసాక్షి) :** మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కంకణం కట్టుకొని తనదైనా శైలిలో నిత్యం ప్రజల్లో ఉంటూ జననేతగా పేరు ప్రతిష్టలు సంపాదించు కుంటున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మండలంలోని మాధారం, రాచాలపల్లి, ఊర్కొండపేట, ముచ్చర్ల పల్లి గ్రామాలలో పశు వైద్యశాల నూతన భవనాల నిర్మాణాల కోసం లిరాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ, క్రీడలు యువజన శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి ని కోరగా వెంటనే స్పందించి ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకి, రాష్ట్రకి మండల ప్రజలు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

# స్థూలకాయంపై సమరం చేద్దామా..?

**రోజువారీ వ్యాయామం లేకపోవడం, ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు, మొబైల్, టీవీ ముందు గడిపే సమయం అధికం కావడం కూడా ముఖ్య కారణాలు.వీటికి అదనంగా, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, మరియు కొంతవరకు వారసత్వ ప్రభావం కూడా స్థూలకాయానికి దారి తీస్తాయి.**

ప్రతి సంవత్సరం మార్చి 4న ప్రపంచవ్యాప్తంగా స్థూలకాయం సమస్యపై అవగాహన కల్పించడానికి ప్రపంచ స్థూలకాయం దినోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్ అనే సంస్థ సమన్వయం చేస్తుంది. స్థూలకాయం ఒక వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, సమాజం మొత్తానికి సంబంధించిన ఆరోగ్య సమస్యగా మారింది. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లలో అనారోగ్యకరమైన ఎంపికలు, శారీరక శ్రమలో తగ్గుదల వంటి కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. స్థూలకాయం ఏర్పడడానికి కారణాలు ప్రస్తుత కాలంలో మనిషి జీవన విధానం వేగవంతమైంది. తక్షణం అందుబాటులో ఉండే జంక్ ఫుడ్, అధిక కొవ్వు మరియు చక్కెరలతో కూడిన పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పెరుగుతున్నాయి. రోజువారీ వ్యాయామం లేకపోవడం, ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు, మొబైల్, టీవీ ముందు గడిపే సమయం అధికం కావడం కూడా ముఖ్య కారణాలు.వీటికి అదనంగా, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, మరియు కొంతవరకు వారసత్వ ప్రభావం కూడా స్థూలకాయానికి దారి తీస్తాయి. స్థూలకాయం కేవలం బరువు పెరగడం కాదు ఇది అనేక ఆరోగ్య






సమస్యలకు ద్వారం తీస్తుంది. మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. పిల్లలలో స్థూలకాయం పెరిగితే భవిష్యత్తులో వారి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. మానసికంగా కూడా ఆత్మవిశ్వాసం తగ్గడం, ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి ఈ సమస్యను ఎవ్వరూ కూడా తేలికగా తీసుకోకూడదు. స్థూలకాయాన్ని నియంత్రించడానికి జీవనశైలిలో మార్పులు అత్యంత అవసరం. సమతుల ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారాన్ని ఎంపిక చేసుకోవడం ముఖ్యం. ఆ ఆహార ప్రణాళికను నిరంతరం కొనసాగించడం, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక, యోగాతో పాటు ఇతర వ్యాయామాలు చేయడం అవసరం. తగినంత నీరు తాగడం, సరిపడ నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా బరువు నియంత్రించడంలో సహాయపడతాయి. అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేసుకోవడం కోసం చిన్నచిన్న లక్ష్యాలు పెట్టుకోవాలి. రోజువారీ ఆహార పట్టికను సరిచేయాలి. కుటుంబ సభ్యులందరూ కలిసి వ్యాయామం చేయడం వల్ల ప్రేరణ పెరుగుతుంది. శారీరక చురుకుదనాన్ని పెంచాలి. పిల్లలలో చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించాలి. పాఠశాలలు, కళాశాలలు మరియు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజంలో ఫిట్‌నెస్ క్లబ్బులు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ స్థాయిలో పోషకాహారంపై అవగాహన కల్పించే విధానాలు తీసుకురావాలి. సోషల్ మీడియా ద్వారా సరైన సమాచారం ప్రజలకు ఎప్పటికి అప్పుడు చేరవేయాలి. వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, సామూహికంగా కూడా ఈ సమస్యను ఎదుర్కోవాలి. ఎవ్వరి ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని గుర్తించాలి. తాత్కాలిక ఆనందం కోసం అనారోగ్యకరమైన అలవాట్లను కొనసాగించకూడదు. ప్రతిరోజూ కొంత సమయం శరీరానికి కేటాయించాలి. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటిస్తూ, ఇతరులకు కూడా ప్రేరణగా నిలవాలి. "బరువు తగ్గడం కంటే ఆరోగ్యాన్ని పెంపొందించడం ముఖ్యం." ప్రతిరోజూ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ఎవ్వరికి వారి బాధ్యతగా స్వీకరించాలి.

**డాక్టర్ వై.సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9393613555,**
**9493613555**

